RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 199 పేజీలు - 08 సోమవారం 15 జూన్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## శుభకార్యానికి వెళ్లొస్తూ..

# మృత్యు ఒడిలోకి...

**కృష్ణా నదిలో పడవ బోల్తా : నలుగురు దుర్మరణం ఆరుగుర్ని రక్షించిన గ్రామస్తులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** ఎపిలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆదివారం జిల్లాలోని కోనూరు గ్రామ సమీపంలో కృష్ణా నదిలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు నదిలో గల్లంతవగా, స్థానికులు,

మిగతా2లో...

## వర్షం వస్తే రోడ్లపై

# ఉండాల్సిందే...

## - అవసరమైతే నేనూ వస్తా...

**ఉన్నతస్థాయి సమీక్షలో అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్**

**జూన్ 1న చెప్పినా... నిర్లక్ష్యంగా వ్యవహరించారు**

**మరోసారి అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు**

**ఇప్పటికైనా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**వ్యవసాయ శాఖ అధికారులు సన్నద్ధం కావాలి**

**విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలని ఆదేశం**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** 'వర్షాకాలం నేపథ్యంలో ఈనెల 1న నేను సమీక్ష నిర్వహించా. అనేక సూచనలు చేశా. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దాంతో ఈనెల 9న వర్షం వచ్చిన సమయంలో మున్సిపల్, పోలీసు అధికారుల మధ్య సమన్వ యం లోపించింది. ఈ పరిస్థితికి గల కారణాలను విశ్లేషించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి...' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. వర్షాలు వచ్చినప్పుడు అధికారులు, పోలీసులు అందరూ రోడ్లపైనే ఉండాలని ఆదేశించారు. అవసరమైతే తానూ వస్తానని తెలిపారు. వర్షాలు పడినప్పుడు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిగతా2లో...

## నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద

# పుట్టలేదు : కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** మెట్రో రైల్‌కి కేంద్రం నిధులు ఇస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మెట్రోకి నిధులు ఇవ్వకపోతే మేము రాజీనామా చేస్తామని, హామీలు అమలు చేయని మీరు రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నన్ను తరిమికొడతానని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, నేను బిఆర్ఎస్ కార్యకర్తని కాదని.. బిజెపి కార్యకర్తనని తెలియజేశారు. నన్ను అడ్డుకునే

మిగతా2లో...

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే

# ఊరుకోం..

● కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం రాజకీయ స్వార్థం కోసం ప్రతిష్ఠను దెబ్బతీయొద్దు ● దోపిడీదారులకు సింగరేణిలో ఎలాంటి స్థానం లేదు : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, సింగరేణి

మిగతా2లో...

## రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన

# అట్టర్ ఫ్లాప్

**అక్రమాలను అధిష్టానానికి చెప్పినందుకే మీనాక్షిపై కేసు**

**త్వరలో ఖైరతాబాద్ అసెంబ్లీకి ఉప ఎన్నిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండున్నరేండ్ల పాలన అట్టర్ ఫ్లాపని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చేస్తున్న అవినీతి, అక్రమా లను పార్టీ అధిష్టానానికి చెప్పినందుకే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి

మిగతా2లో...



## తెలంగాణలో రాబోవు

# 3,4 రోజులు వర్షాలు..

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** రాష్ట్రంలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలే... కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం 3040 కి.మీ ఈదురుగాలులు వీచే ఛాన్స్.. 18, 19.20

మిగతా2లో...

## హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం

# 'మూసీ'

**నగర ఆత్మ 'సాలార్ జంగ్ మ్యూజియం': 75వ వార్షికోత్సవంలో భట్టి విక్రమార్క**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్-3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని

మిగతా2లో...

## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి



2లో

# సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

**విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్**



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 14:** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇందులో యూనిఫాంతో పాటు తెల్లని బూట్లు, తెల్లని సాక్సులు ఉంటా యి. గతంలో బిసి గురుకులాల్లోని విద్యార్థులకు మాత్రమే బూట్లు ఇచ్చేవారు. ఈ దఫా అన్ని రకాల యాజమాన్యాల్లోని విద్యార్థులకు బూట్లను రాష్ట్ర ప్రభుత్వం

మిగతా2లో...

# వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిందే...

(మొదటి పేజీ తరువాయి)

వర్షాకాల సన్నద్ధతపై ఆదివారం హైదరాబాద్ లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కోర్ అర్బన్ రీజియన్‌లో వర్షం కారణంగా ఈనెల 9న ఏర్పడిన పరిస్థితులపై ఆరా తీశారు. సైబరాబాద్ తోపాటు అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్‌జామ్ కావడంతో నగరవాసులు ఇబ్బందులు పడ్డారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తం కాలేదన్నారు. ఆ శాఖ సూచనల మేరకు వర్షాలపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడిన సమయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి సిబ్బందితో పాటు సివిల్ పోలీసులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాల్సిందేనన్నారు. పోలీసు కమిషనర్ నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ రోడ్లపైకి రావాల్సిందేనని తేల్చిచెప్పారు. అవసరమైతే తానూ రోడ్డుపైకి వస్తానని చెప్పారు. వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అయితే ఇకపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ విభాగంలోని ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డీజీపీకి సూచించారు. మానవ తప్పిదాల వల్ల సమస్యలు తలెత్తితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. వర్షాల సమయంలో ఏర్పడే వాటర్ లాగింగ్ పాయింట్లు, బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాల డేటా ఆధారంగా అధికారులు సన్నద్ధం కావాలని సూచించారు. వర్షం కారణంగా పలు చోట్ల చెట్లు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ పునరుద్ధరణ వెంటనే జరగాలని సూచించారు. అవసరమైన చోట్ల మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల వద్ద పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మాన్యువల్ ప్రకారం ప్రాజెక్టుల నిర్వహణ ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రాజెక్టుల వద్ద సంబంధిత ఇంజినీర్లు తప్పనిసరిగా స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రాజెక్టులను వదిలి వెళ్లే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ కార్యదర్శిని ఆదేశించారు. ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాకు సూచించారు. **విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలి** వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆ శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యంగా విత్తనాలు, యూరియా పంపిణీపై దృష్టి సారించాలన్నారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని ఆదేశించారు. యూరియా స్టాక్ , పంపిణీ కోసం స్థానిక వ్యవసాయ అధికారిని బాధ్యుడిగా నియమించడంతో పాటు రెవెన్యూ సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. సన్న వడ్ల కోసం వ్యవసాయ శాఖ ప్రకటించిన ఎనిమిది రకాల విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. **తాగునీరు కలుషితం కాకుండా చూడాలి** వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు.

గతంలో తాగునీటి కాలుషితం కారణంగా జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులను ఆదేశించారు.

# సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం..

(మొదటి పేజీ తరువాయి)

సీ అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్‌తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపెన్ హౌస్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు అక్కడ అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధించిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ .. కార్మికుల శ్రమను అవమానిస్తే సహించేది లేదన్నారు.సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం, ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందుంచడమే తమ బాధ్యతని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి లో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని అన్నారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల ఆస్తి అని అన్నారు. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందేనని తెలిపారు. భవిష్యత్తులోనూ సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాలపాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని అన్నారు. కార్మికుల ఆరోగ్యం, పిల్లల చదువు, వారి భవిష్యత్తుపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందన్న నివేదికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించేందుకు వీలుగా పూర్తి ఆధునిక పరికరాలతో కూడిన 'క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను' మంజూరు చేస్తున్నామన్నారు. ఈ బస్సులు ఊరూరా తిరిగి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరితగతిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. కార్మికుల పిల్లల ఉన్నత ఆశయాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో మేళవించి సింగరేణిని ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

# రెండున్నరేండ్ల రేవంత్ రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్‌పై కేసు పెట్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉన్న అతి కొద్ది మంది నిజాయితీ పరుల్లో ఆమె ఒకరని తెలిపారు. అలాంటి వ్యక్తిపై కుట్ర చేశారని పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలకు రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశంలో హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుంటున్నానని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రమేనని ఎద్దేవా చేశారు. ప్రజలకు అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాగ్రెస్ ప్రభుత్వం అందరినీ మోసం చేస్తోందని విమర్శించారు. ఐదేండ్లలో సగం కాలం ముగిసినా ఒక్క హామీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు. నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఎక్కడిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని ఇచ్చిన హామీ ఎక్కడ నెరవేరిందో నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇచ్చిన హామీల లెక్క ప్రకారం ఒక్కో లబ్ధిదారునికి ప్రభుత్వం రూ. 1.25 లక్షలు బాకీ ఉందని గుర్తు చేశారు. ఖైరతాబాద్‌లో రెండుసార్లు గులాబీ జెండా ఎగురవేశామనీ, మూడోసారి కూడా సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ప్రజలను మోసం చేసి రేవంత్ పక్కన కూర్చున్న దానం నాగేందర్ వల్ల త్వరలో ఉప ఎన్నిక రావడం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి ఓటు విలువైనదనీ, జూబ్లీహిల్స్‌లో లాగా దొంగ ఓట్లతో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని హెచ్చరించారు. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఓటును జాగ్రత్తగా గమనించాలని సూచించారు. జూన్ 25 నుంచి జూలై 31 వరకు జరిగే సర్ ప్రక్రియలో ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ బాధ్యతగా పనిచేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జనగణన, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. **మహబూబ్ నగర్ ప్రజలు కాంగ్రెస్‌ను తరిమికొడతారు** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరుగుతోందని కేటీఆర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపుగా పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టి, కమిషన్లు, కాంట్రాక్టుల కోసం లక్షల ఎకరాల పంటకు నీరివ్వకుండా ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ ఏర్పాటుకు ముందు వలసల జిల్లాగా ఉండేదనీ, అలాంటి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందనీ, ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాలని నేతలను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆసక్తికర దృశ్యం కనిపించింది. లండన్ తోపాట పలు ఉన్నత విద్యాసంస్థల్లో చేరనున్న నలుగురు యువతులు రాజకీయాలపై ఆసక్తితో కేటీఆర్‌ను కలిశారు. రాజకీయనేతలుగా ఎదగాలని తాము నిర్ణయించుకున్నామనీ, కలసి పనిచేస్తామని వారు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలన్నదే తన అభిమతమనీ, వారి ప్రయాణంలో అండగా ఉంటామని ఈ సందర్భంగా కేటీఆర్ వారికి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు.మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల డాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు.ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు.

# శుభకార్యానికి వెళ్లొస్తూ.. మృత్యు ఒడిలోకి...

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు జరిపిన గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతి చెందిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. మృతులను గంధం సంధ్య (9), గంధం సైనీ (10), బత్తుల కార్తీక్ (12), కొనత చైతన్య (28)గా అధికారులు గుర్తించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పది మంది బంధువులు కోనూరులో జరిగే ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు పడవపై కృష్ణానది దాటి వెళ్లారు. వేడుక ముగిసిన తరువాత అదే పడవపై తిరుగు ప్రయాణమయ్యా రు. నది మధ్యలోకి రాగానే ఒక్కసారిగా పడవ నియంత్రణ కోల్పోయి నీటిలో బోల్తా పడింది. అందులో ఉన్న వారంతా నీట మునిగిపో యారు. ఇది గమనించిన స్థానిక మత్స్యకారులు, గ్రామస్థులు వెంటనే నదిలోకి దూకి ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నలుగురి మృతదేహాలు వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు కళ్లముందే నదిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతం.

# నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదు : కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

దమ్ము కాంగ్రెస్ కు ఉందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. నన్ను తరిమి కొట్టే వ్యక్తి ఈ గడ్డ మీద పుట్టలేదని, రేవంత్ రెడ్డి ఆట మొదలు పెట్టారని అన్నారు. బిజెపి 2028లో ఆట ముగిస్తుందని, కాంగ్రెస్, బిజెపి ఒక్కటేనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

తేదీలలో భారీ వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల నెమ్మదిగా కదులుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం విడుదల చేసిన నివేదిక ప్రకారం నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం హర్నై, సోలాపూర్ మీదుగా తెలంగాణలోని హైదరా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, అటుపై కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్ మీదుగా కొనసాగుతోంది. రాబోయే 4 నుంచి 5 రోజులలో తెలం గాణలోని మిగిలిన ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత ముం దుకు సాగడానికి పరి స్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. సోమవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదు రుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. బలహీ నపడిన ఆవర్తనం ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా దక్షిణ తమిళనాడు వరకు, సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య ఒక ద్రోణి విస్త రించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోకి తగినంత తేమ గాలులు వీస్తున్నాయి. మరోవైపు, దక్షిణ తెలంగాణ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టా నికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం క్రమంగా బలహీనపడినట్లు వాతావరణ కేంద్రం విశ్లేషిం చింది. ఈ వాతావరణ మా ర్పుల నేపథ్యం లో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఉష్ణోగ్రతల విషయానికి వస్తే రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలలో రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పులు ఏమీ ఉండవని, ఎండల తీవ్రత తగ్గి సాధారణ ఉష్ణోగ్రతలు నమోద వుతా యని పేర్కొన్నారు. గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వర్ష సూచనతో పాటు వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలకు పలు హెచ్చరి కలు జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్య ంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, ప్రయాణికులు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఆశ్రయం పొందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 14:** రెండు చేతులు కలిస్తే చప్పట్లు కేంద్రం, రాష్ట్రాలు కలిస్తే అభివృద్ధి అని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. గత ప్రభుత్వ మూర్ఖత్వంతో తెలంగాణ నష్టపోయిందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండిసంజయ్ పర్యటించారు. ఆది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయని, రోడ్ కోసమే రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామాలను మండలాలు, నియోజక వర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఏడేళ్లలో రూ. 22 వేల కోట్ల నిధులు తెచ్చామని, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

# సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

(మొదటి పేజీ తరువాయి)

అందజేస్తోంది. అలాగే బిసి,ఎస్‌సి, ఎస్‌టిమైనారిటీ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ గురుకుల పాఠశాలల విద్యార్థులకు బెల్టు, ఐడీ కార్డు, టై, స్కూల్ బ్యాగు, బూట్లు (నలుపు, తెలుపు -సాక్సులతో), బెడ్డింగ్ సామగ్రి, ప్లేటు, గ్లాసు, కటోరా, ట్రంక్ బాక్సు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్, ట్రాక్ సూట్‌తో కూడిన సంపూర్ణమైన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది. మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు తొలిసారిగా ట్రాక్ సూట్, నైట్ డ్రెస్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నది. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు తొలిసారిగా నల్లటి బూట్లు, బెల్టును రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది.ఇంటర్ విద్యార్థులకు బ్యాగు, బెల్టు, టై, బూట్లు, సాక్సులు గత ప్రభుత్వాలు ఇప్పటివరకు ప్రభుత్వాలు పాఠశాలలకే పెద్దపీట వేశాయి. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారి ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లోని సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు కాలేజీ బ్యాగు, బెల్టు, టై, నల్లటి బూట్లు, సాక్సులు అందజేయనుంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇప్పటికే ఆయా సంస్థలకు చేరాయి.తొలి వారంలోనే వాటి పంపిణీ పూర్తి కానుంది. విద్యార్థులకు యూనిఫాంతో పాటు అందజేసే బూట్లు, సాక్సులు, టైలు, బెల్టులు, గురకుల్లాలోని విద్యార్థులకు అందజేసే దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్లు ప్రతి ఒక్కటి నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ టెండర్లను పిలిచింది. మిగిలిన ఆర్డర్లను టిజిఎస్‌సిఒ, టిజిఎల్‌ఐపిసి, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ టిజిటిపిసిలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తున్నది రూ.687.78 కోట్లు మాత్రమే.

# 25 క్వింటాళ్ల నల్ల బెల్లం పట్టివేత

- 200 కిలోల పటిక,20 లీటర్ల గుడుంబా స్వాధీనం
- ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కే.నాగయ్య




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 14:** గుడుంబా తయారీకి వినియోగించే నిషేధిత నల్లబెల్లం అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు పట్టుకున్నారు.ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఘటన వివరాలను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కే. నాగయ్య వెల్లడించారు.పట్టుబడిన నల్ల బెల్లం,ఇతర పదార్థాలు,రవాణాకు వినియోగించిన వాహనం, నిందితుడిని చూపించారు.సీఐ నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం....పెద్ద వంగర మండలంలోని చిన్న వంగర గ్రామ శివారులో విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. చిన్న వంగర గ్రామ శివారులో ట్రాలీ వాహనం అనుమానస్పదంగా కనిపించగా ఆపి తనిఖీ చేయగా 50 సంచుల్లో 25 క్వింటాళ్ల (2500 కిలోలు) నల్ల బెల్లం , 4 సంచుల్లో 200 కిలోల పటిక, 20 లీటర్ల నాటు సారా లభ్యమైంది. రవాణాకు వినియోగించిన ట్రాలీ సీజ్ చేసారు.రవాణా చేస్తున్న మరిపెడ మండలం దాస్య తండకు చెందిన ట్రాలీ డ్రైవర్ గుగులోతు ప్రవీణ్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ రవాణాకు సంబంధం ఉన్న మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఇరువురిపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగయ్య మాట్లాడుతూ....సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడి పదార్థాల క్రయవిక్రయాలు,రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గుడుంబా కేసుల్లో పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని, జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని,గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై ఎన్ రజిత, సిబ్బంది శ్రీనివాస్ కుమార్, శరత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని,ఝాన్సీ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) 14:** తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం పాలకుర్తి నియోజకవర్గం కన్వీనర్,ప్రజా గాయకుడు పంజాల బుచ్చి రాములు గౌడ్-అరుణ కుమార్తెలు హిమబిందు, రిహ గౌడ్ల నూతన పుష్పలంకరణ వేడుకలను ఆదివారం మండలంలోని కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించి వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను అభినందించి, హిమబిందు, రిహ గౌడ్లు విద్యా, సాంస్కృతిక రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కౌన్సిలర్ ముద్దసాని సురేష్, ఏఎంసి డైరెక్టర్ వెంకటాచారి,నాయకులు జీనుగా సురేందర్ రెడ్డి,వెంకన్న యాదవ్, మోత్కూరి రవీంద్ర చారి, విస్సంపల్లి బాలకృష్ణ,పంజా కల్పన రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్, పంజాల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్14:** ప్రజా నాయకుడు,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఆయన అభిమానులు,కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,స్థానికులు చైర్మన్ జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు.సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల వెల్లువ కొనసాగగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ముప్పారంలోని అనాధ శరణాలయంలో,తొర్రూరులోని మదర్సాలో చిన్నారులకు పండ్లు, బియ్యం వితరణ చేశారు.మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ నికార్సైన ప్రజా నాయకుడని, ఆయన జన్మదిన సందర్భంగా అనాధ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చిందించాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమం చేపట్టినట్లు మా ఫౌండేషన్ డైరెక్టర్ పస్తం కృష్ణ తెలిపారు.చైర్మన్ జన్మదినం సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు శ్రావణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ప్రజా జీవితం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే జైలుకే...

- మల్కాజ్‌గిరి పరిధిలో వీకెండ్ డ్రైవ్..124 మందిపై కేసులు
- మృత్యువుకు కారణమైతే 10ఏళ్ల శిక్ష: ట్రాఫిక్ డీసీపీ హెచ్చరిక


MALKAJGIRI POLICE COMMISSIONERATE
TRAFFIC ENFORCEMENT – WEEKLY REPORT (07.06.2026 TO 13.06.2026)

A FOCUSED INITIATIVE TO STRENGTHEN ROAD SAFETY AND MAINTAIN UNINTERRUPTED TRAFFIC MOVEMENT

Don't drive under the influence—drive under control.

| S NO | VIOLATION | CHALLANS IMPOSED |
|---|---|---|
| 1 | Cell phone driving | 1855 |
| 2 | Triple riding | 1890 |
| 3 | Over speed | 593 |
| 4 | Signal jump | 1142 |
| 5 | Wrong side driving | 6823 |
| 6 | Obsrtuction of carriage way | 11416 |

DON'T DRINK AND DRIVE

DRUNK & DRIVE CASES

| SNO | POLICE STATION | BOOKED CASES |
|---|---|---|
| 1 | Begumpet Tr.PS | 8 |
| 2 | Trimulgerry Tr.PS | 3 |
| 3 | Gopalapuram Tr.PS | 8 |
| 4 | Alwal Tr.PS | 11 |
| 5 | Malkajgiri Tr.PS | 16 |
| 6 | Jawaharnagar Tr. PS | 10 |
| 7 | Uppal Tr.PS | 10 |
| 8 | Kushaiguda Tr.PS | 20 |
| 9 | Ghatkesar Tr.PS | 10 |
| 10 | L.B Nagar Tr.PS | 28 |
| 11 | Vanasthalipuram Tr.PS | 0 |
| | TOTAL | 124 |

A TOTAL OF ( 175 ) DD CASES WERE DISPOSED AND ( 0 ) DRUNKEN DRIVE WERE SENT TO JAIL LAST WEEK

CONTACT US: 8712662999 https://malkajgiripolice.telangana.gov.in/ @MKJTRAFFIC

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్14:** మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు.గత వారాంతంలో (జూన్ 7 నుండి జూన్ 13 వరకు) కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో రికార్డు స్థాయిలో 124 మంది దొరికిపోయారు. పట్టుబడిన వాహనదారులందరినీ త్వరలోనే న్యాయస్థానం ముందు హాజరుపరచనున్నట్లు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఒక ప్రకటనలో తెలిపారు.తనిఖీల్లో పట్టుబడిన వాహనాల వివరాలను పరిశీలిస్తే, అత్యధికంగా ద్విచక్ర వాహనదారులే మద్యం మత్తులో రోడ్లపైకి వచ్చినట్లు స్పష్టమవుతోంది.మొత్తం కేసుల్లో 112 ద్విచక్ర వాహనాలు,7 త్రీ వీలర్స్ (ఆటోలు),5 నాలుగు చక్రాల వాహనాలు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పట్టుబడిన వారి రక్తంలో ఆల్కహాల్ శాతాన్ని (బిఏసి)పరీక్షించగా దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి.కొందరైతే ఏకంగా పరిమితికి మించి విపరీతంగా తాగి వాహనాలు నడిపినట్లు తేలింది.రక్తంలో ఆల్కహాల్ పరిమాణం 36 ఎంజీ నుండి 200ఎంజీ మధ్యలో ఉన్న వారు 115 మంది కాగా, 201 ఎంజీ నుండి 300ఎంజీ మధ్యలో ఉన్న వారు ఆరుగురు, 300 ఎంజీ కంటే ఎక్కువ తీవ్రమైన మత్తులో ఉన్న వారు ముగ్గురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత తీవ్రమైన నేరమని హెచ్చరించారు.ఈ మత్తులో డ్రైవింగ్ చేస్తూ ఎవరిదైనా మరణానికి కారణమైతే వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), 2023 లోని సెక్షన్ 105 (నేరపూరిత నరహత్య- హత్య కానిది) కింద కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా విధిస్తారని పేర్కొన్నారు. కాగా గత వారంలో కోర్టుల ముందు హాజరుపరిచిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి న్యాయ స్థానాలు మొత్తం 175 కేసులను పరిష్కరించాయి. ఇందులో 174 మంది నిందితులకు కేవలం జరిమానా విధించగా ఒకరికి జరిమానాతో పాటు సామాజిక సేవ చేయాలని న్యాయమూర్తి తీర్పునిచ్చారు.ఈ వారంలో ఎవరికీ జైలు శిక్ష పడలేదు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే అమాయకుల ప్రాణాలకు కూడా ముప్పని కాబట్టి వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# డాక్టరేట్ అందుకున్న "కొండ"

- సామాజిక సేవ, మీడియా రంగంలో విశిష్ట సేవలకు తగిన గుర్తింపు
- ఆనందం వ్యక్తం చేస్తున్న స్నేహితులు, బంధువులు









**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, ప్రముఖ జర్నలిస్టు కొండ మల్లేశం గౌడ్ డాక్టరేట్ అందుకున్నారు. ఈ మేరకు శనివారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు అవార్డు ప్రధానం చేసారు. అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఢిల్లీలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ (ఎశీఅశీతీఅం అఅ ఝుబయి) తో పాటు జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఫరీదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.లారీ క్లీనర్‌గా ప్రారంభమైన మల్లేశం గౌడ్ జీవన ప్రస్థానం నేడు జర్నలిస్టుగా, సామాజిక సేవకుడిగా, పత్రికా వ్యవస్థాపకుడిగా గుర్తింపు పొందింది. డ్రైవర్‌గా పనిచేస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి ఎం.ఏ. పొలిటికల్ సైన్స్, ఎం.ఏ. మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం పట్టాలు సాధించారు.జై గౌడ, ప్రజా కలం, లోకల్ టైమ్స్, తేజా టీవీ, సుదినం తదితర మీడియా సంస్థల్లో పనిచేసిన ఆయన, అనంతరం ప్రజల సమస్యలకు వేదికగా "స్థానికం" పత్రికను స్థాపించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా 49 మంది యువకులకు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించారు."చదువువెలుగు" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులకు విద్యాబోధన, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. సామాజిక సేవ, విద్యా చైతన్యం, ప్రజా సమస్యల పరిష్కారంలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగానే ఈ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందించినవారు డాక్టర్ రాజేంద్ర శైని న్యూయార్క్ రెడ్ క్రాస్ అసిస్టెంట్ కమిషనర్ సెయింట్ జోన్ అంబులెన్స్ ఆఫ్ ఇండియా పైరన్ సేఫ్టీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ వరల్డ్ మెజీషియన్ చైర్మన్ డాక్టర్ సి పి యాదవ్ సౌత్ ఇండియన్ జనరల్ సెక్రెటరీ ఫిలిం అసోసియేషన్ హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్ గ్రామీణ వైద్యుల నేషనల్ పార్టీ ఫౌండర్ కేఎస్ 9 చీఫ్ ఎడిటర్ డాక్టర్ కొండిశెట్టి సురేష్ బాబు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. అనంతరం అవార్డుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు

# దుబ్బాకలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం








**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా,రామన్నపేట మండలం,దుబ్బాక గ్రామంలో. ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,భగత్ సింగ్ యూత్ దుబ్బాక ఆధ్వర్యంలో అక్షర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నల్గొండ వారి సహకారంతో ఈరోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని డాక్టర్ రాంబాబు,అనూష , గ్రామ సర్పంచ్ గట్టు నర్సింహ్మా, సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేషం ప్రారంభించారు. వైద్య శిబిరంలో బి.పి., షుగర్ వైద్య పరీక్షలు,నిర్వహించారు. డాక్టర్లుజనరల్ సర్జన్, జనరల్ ఫిజిషయన్లు వైద్య సిబ్బంది వారి సేవలను అందించారు.డాక్టర్ రాంబాబు వారి నాన్న పకార్థం గ్రామ ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ భగత్ సింగ్ యూత్ సభ్యులు నిర్విరామంగా వైద్యులకు, ప్రజలకు వాలింటర్లుగా సేవలందించారు. అనారోగ్య సమస్యలున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేసారు.అనంతరం గ్రామ సర్పంచ్,పెద్దలు వైద్యులకు సన్మానం చేశారు. గ్రామంలోని మెడికల్ రిప్రజెంటేటివ్స్ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయం మందులు అందించారు.డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్,మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రాము,మెట్టు శ్రవణ్ లు,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ గుండాల నర్సింహా, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్, టిఎస్ యుటిఎఫ్ మండల నాయకులు మేడి మధు బాబు,డివైఎఫ్ఐ గ్రామ నాయకులు కంబాలపల్లి మత్స్యగిరి,గుండాల అనిల్,గట్టు జ్యోతి బసు,దుబ్బాక గ్రామ పాలక వర్గం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ,భగత్ సింగ్ యూత్ నాయకులు, గ్రామ పెద్దలు యువతీ, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్స్ పుస్తకాల దందా ఆపాలి..

**అధికారుల తనిఖీలు చేపట్టాలి**

**ప్రైవేట్ స్కూల్స్ పుస్తకాల దందాపై చర్యలు తీసుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ డిమాండ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** షాద్‌నగర్ ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ విక్రయాల దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచే పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్‌లో లభించే పుస్తకాల కంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలలు తమ లోగోతో పుస్తకాలు ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, పాత పుస్తకాలను కూడా కొత్తవిగా చూపించి అమ్ముతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి రూ.8,000 నుంచి రూ.15,000 వరకు పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ పేరుతో అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు, పుస్తకాల దందాను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలే గానీ వ్యాపార సంస్థలుగా మారకూడదని, విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి హానికరమని అన్నారు. తల్లిదండ్రులు కూడా మేల్కొని తమ హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## బైక్ ప్రమాదంలో గాయపడిన బ్రహ్మారెడ్డి

**పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు...**

**బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పిన**

**డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్**



**తొలి అక్షరం/కల్లూరు,జూన్ 14:** బైక్ ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు. మండలంలోని బత్తులపల్లి గ్రామంలో నివాసముంటున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డికి కొన్ని రోజుల క్రితం బైక్ ప్రమాదం జరగగా, ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దెబ్బల సౌజన్య, ప్రధాన కార్యదర్శి షేక్ షేరా ఉద్దీన్ ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా శీలం బ్రహ్మారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులను ధైర్యపరిచారు. త్వరగా కోలుకుని ప్రజా సేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో బయటపడడం సంతోషకరమని పేర్కొన్న నాయకులు, ఆయనకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.

## ఆత్మకు శాంతి చేకూరాలని దశ, దినకర్మలో పాల్గొన్న చిన్న కొర్పోల్ సర్పంచ్ బానోత్ అనిత -బద్రు నాయక్, ఉపసర్పంచ్ తొగరు వెంకన్న



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కొర్పోల్ గ్రామంలో గతపది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన చిన్న కొర్పోల్ గ్రామ వాస్తవ్యులు మారబోయిన మురళి దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ బానోతు అనిత బద్రు నాయక్,ఉపసర్పంచ్ తోగరు వెంకన్న, మరియు చింతల వేణుగోపాల్,ఆత్మకూరి శ్రీనివాస్,బొడ్డుపల్లి యాకయ్య, చింతల రవికుమార్, గై సంపత్ కుమార్,జంపాల వెంకన్న,గంగపురి రాము లు హాజరై వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది.

## శాంతి భద్రతల పరిరక్షణకె కార్డెన్ సెర్చ్: తొర్రూర్ సీఐ గణేష్



**తొలిఅక్షరం/నర్సింహులపేట, జూన్ 14:** శాంతి భద్రతల పరిరక్షణకె కార్డెన్స్ సెర్చ్ నిర్వహిస్తున్నామని తొర్రూర్ సీఐ గణేష్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండలంలోని గోపతండ వస్రంతండా,జగ్గుతండా, లాలితండాలో స్థానిక ఎస్ఐ బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో భారీ మొత్తంలో పోలీసులు తిరుగుతూ తనిఖీలు చేపట్టారు.దీంట్లో 50 కేజీల నల్ల బెల్లం, 3 కేజీల బెల్లం (పట్టిక), 32 లీటర్ల గుడుంబా, 550 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అనంతరం సీఐ గణేష్ మాట్లాడుతూ.. కార్డెన్ సైబర్ మోసాల పై ప్రజలు.అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు.అనుమానస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామాల్లో, తండాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు తగిన విధంగా స్పందించాలని కోరారు.జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా మోటార్ సైకిల్ వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో తొర్రూర్ ఎస్ఐ,పెద్దవంగర ఎస్ఐ,దంతాలపల్లి ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డిని సన్మానించిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ ల పదవి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో 6నెలలు పొడగించడం జరిగింది.కావున చైర్మన్ గా రావుల హరీష్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్బంగా వారి ని శాలువా తో సన్మానం చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, తాల్లూరి నర్సింహా స్వామి, దుదిమెట్ల కొమురన్న,కొత్తపల్లి రత్నమ్,కునూసూత్ నైజాం,సోమన్న వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల బాబు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బిర్రు కమల్ హాసన్ యాదగిరి తదితరులు సత్కరించారు.

## మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుకి శుభాకాంక్షలు తెలియజేసిన గొడ్లకొండ సర్పంచ్ భుక్య జనార్ధన్ నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నియమితులైన సర్పంచ్ భూక్య రమేష్ నాయక్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన గొట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్ నాయక్, రమేష్ రాథోడ్ నాయకత్వంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచుల సంక్షేమం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నాము."సేవే లక్ష్యంగా అభివృద్ధియే ధ్యేయంగా, నెక్కొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా భూక్యా రమేష్ నాయక్ ఎన్నిక అభినందనీయం. ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాము.

## నర్సంపేట ఎమ్మెల్యేని కలిసిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ శ్రీను

- **చిన్న కోర్పోల్ గ్రామ సర్పంచ్ బానోత్ అనిత- భద్రు నాయక్.**





**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కును సోతు మంగమ్మ- శ్రీను, చిన్నకోర్పోల్ గ్రామ సర్పంచ్ భానోతు అనిత భద్రు నాయక్ ఎమ్మెల్యే ని గ్రామాలలో వివిధ సమస్యల గురించి మరియు ఇందిరమ్మ ఇళ్ల గురించి అలాగే పోడు భూమి (ఆర్ఓఎఫ్ ఆర్) పట్ట కలిగి కలిగి ఉన్న రైతులు బావిలలో పుడికి తీత సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు.వారి సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పబ్బతి సుధాకర్, చింతల వేణు, బొడ్డుపల్లి యాకయ్య, ఆత్మకూరు శ్రీనివాస్, కొయ్యడ ఐలయ్య, ఇండ్ల ఏకాంబరం గ్రామస్తుల పలు సమస్యల పై తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నూతన మండల సర్పంచుల పోరం అధ్యక్షుడిగా భుక్య రమేష్ రాథోడ్

- **ఉపాధ్యక్షులుగా బోల్ల యాదలక్ష్మి, శివకుమార్, దగ్గు సంతోష్ గాంధీ.**
- **నూతన సర్పంచ్ ల ఫోరం పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన,**
- **తొలి అక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్ గౌడ్.**



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల నూతన సర్పంచ్ ల ఫోరం ఎన్నిక జరగగా 1.అధ్యక్షుడు భూక్య రమేష్ రాథోడ్ఉపాధ్యక్షులు బోళ్ల యాదవ లక్ష్మి శివకుమార్ యాదవ్, దగ్గు సంతోష్ గాంధీ.గౌరవ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్2.ప్రధాన కార్యదర్శి- ఉడుగుల అశోక్.కార్యదర్శులు లావుద్య సౌమ్య, ధరావత్ మాలు నాయక్సహాయ కార్యదర్శి బాధవత్ సూర్య భాయ్కోశాధికారి బోడ బాలుముఖ్య సలహాదారులు ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్, చాగంటి మమత తిరుమల్, రాంపల్లి నిరోషా శ్రావణ్కార్యవర్గ సభ్యులు కునుసోత్ మంగమ్మ శ్రీనివాస్, జాటోత్ కవిత అఖిల్, గుగులోత్ రేణుక వీరన్న, మాలోత్ వెంకన్న భూక్య జనార్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడినటువంటి సర్పంచుల పూర్వం అధ్యక్షులు ఉపాధ్యక్షులు,కార్యదర్శి ప్రధాన కార్యదర్శిలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల అప్పల్ రావుపేట, గ్రామంలో మందపురి నరేష్. రవళి ల పుత్రిక కుమార్తె దీపిక సారీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లావుడియా తిరుమల్ చౌహాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శ బక్కీ అశోక్, జిల్లా కార్యదర్శి కూసుమ చెన్నకేశవులు,ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల సీనియర్ నాయకుడు చల్లా శ్రీపాల్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ డబ్ల్యు ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, గ్రామ సర్పంచ్ ఉడుముల అశోక్,గ్రామ నాయకులు గాలి శీను,వడ్డే ఏకాంబరం,రాజు మధు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో ఘననివాళులర్పించిన మిత్రబృందం

**- ఆత్మ శాంతించాలని కోరుకుంటున్న తొలి అక్షరం రిపోర్టర్ సుధాకర్ గౌడ్.**




**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామానికి చెందిన యువకుడు మారబోయిన మురళి గతపది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మారబోయిన మురళి దశదిన కర్మకు హాజరైన చిన్ననాటి మిత్రులు, ప్రాణ స్నేహితులు పిట్టల శ్రవణ్, ఇండ్ల సతీష్,అన్నబోయిన రమేష్,నర్మెట విష్ణు, బత్తిని కుమారస్వామి, హైదరాబాద్ ప్రవీణ్, అన్న లు మారబోయిన అశోక్, మారబోయిన రాజు, చిరబోయిన నాగార్జున్, చిరబోయిన రాకేష్,హరీష్, సురేష్, ఇండ్ల ఏకాంబరం, కొయ్యడ ఐలయ్య,అదేవిధంగా గ్రామ దగ్గర మిత్రులు కొయ్యడ అనిల్, లింగాల వెంకన్న, పులి రాజు, చింతల అశోక్,మాదాటి ఐలయ్య లు హాజరై వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది.

# నిజాంలను ఎదిరించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఇక లేరు

**- దీక్షకుంట వేములపల్లి నారాయణ**



**తొలి అక్షరం /నెక్కొండ జూన్ 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వేములపల్లి నారాయణ (వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ) ఆదివారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలియగానే దీక్షకుంట గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.దేశ స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన నారాయణ సేవలను గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన మరణం గ్రామానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు.నారాయణ మృతిపట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, తహసీల్దార్ వేముల రాజ్‌కుమార్, ఎంపీడీవో యం. లావణ్య, సీఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్యా తిరుమల చౌహాన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, కార్యదర్శి భూపతి వీరన్న, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, జిల్లా ఆర్థిక సంఘం నాయకులు గోరంట్ల వెంకటనారాయణ, దేసు లక్ష్మణ్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరాలకు ఆదర్శమని, వేములపల్లి నారాయణ సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# షాద్‌నగర్ బేడ బుడగ జంగాల సంఘం ఆధ్వర్యంలో కడమంచి సహదేవుడును శాలువాతో సత్కారం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ కడమంచి సహదేవుడు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** షాద్‌నగర్ పట్టణంలో బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షులు తూర్పటి వేంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన కడమంచి సహదేవుడికి ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం కడమంచి సహదేవుడికి కీలక పదవి అప్పగించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. సమాజానికి సేవలందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సహదేవుడిని గుర్తించి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కడమంచి సహదేవుడిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి సమాజానికి, పార్టీకి మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ బేడ బుడగ జంగాల సంఘం అధ్యక్షుడు తూర్పటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సదుల యాదయ్య,రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం మలేష్,కోశాధికారి వానరసి స్వామి,వానరసి జగన్,సదుల పెంటయ్య, మోటం కుమార్, వానరసి నారాయణ,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతంపై కేటీఆర్ దిశానిర్దేశం

- **ఉమ్మడి పాలమూరు జిల్లా సమీక్షా సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్టీ పరిస్థితులు, సంస్థాగత బలోపేతం, రానున్న ఎన్నికల వ్యూహాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తదితర అంశాలపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రతి గ్రామానికి చేరవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# మహబూబ్‌నగర్ జిల్లాపై బీఆర్ఎస్ ఫోకస్..

**ఉమ్మడి మహబూబ్‌నగర్ నేతలతో కేటీఆర్ కీలక సమీక్ష**

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**క్షేత్రస్థాయి పరిస్థితులపై కేటీఆర్‌కు నివేదిక అందించిన నేతలు**

**కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజల్లో అసంతృప్తి: బీఆర్ఎస్ నేతలు**

**మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ ఖాయం: కేటీఆర్**

**ప్రజల సానుకూలతను ఓట్లుగా మలుచుకోవాలి: కేటీఆర్**

**రానున్న ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం**







**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ నాయకులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి సి.లక్ష్మారెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నియోజక వర్గాల వారీగా క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులు, ప్రజల అభిప్రాయాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు మద్దతు పెరుగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తి వ్యక్తమవుతోందని నాయకులు కేటీఆర్‌కు ఫీడ్‌బ్యాక్ అందించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజల్లో ఉన్న సానుకూలతను పార్టీకి అనుకూలంగా మలుచుకునేలా క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండోనిగూడ గుంటి మల్లన్న స్వామి దేవాలయానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి భారీ విరాళం

- **ధ్వజస్తంబానికి మరియు విగ్రహాల ఏర్పాటుకు రూ 3,50,000 వెచ్చించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** నందిగామ మండలంలోని బండోనిగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటి మల్లన్న దేవాలయంలో ధ్వజస్తంభం,విగ్రహాల ఏర్పాటుకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సుమారు రూ.3.50 లక్షలు వెచ్చించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో దేవాలయానికి అవసరమైన ధ్వజస్తంభం మరియు విగ్రహాలను సుమారు రూ.3,50,000(మూడు లక్షల 50 వేలు)ఖర్చు చేసి అందజేశారని గ్రామస్తులు తెలియజేశారు .ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న గుంటి మల్లన్న స్వామి దేవాలయ ప్రారంభ మరియు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బండ మల్లేష్, బండ శ్రీను,బండ రవి,బండ నర్సిమ,బండ కుమార్,జక్కం శ్రీశైలం,జాలగూడెం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ఉమెంత్యాల గ్రామంలో మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఆహ్వానం అందించిన చిన్న ఉమెంత్యాల గ్రామ పెద్దలు**

**ఆలయ అభివృద్ధి మరియు మహోత్సవ ఏర్పాట్లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ.50,000 విరాళాన్ని అందజేశారు**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** కొందుర్గు మండలం చిన్నఉమెంత్యాల గ్రామంలో ఈనెల 17 నుండి 18 వతేదీవరకు వైభవంగా జరుగనున్న మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని చిన్నఉమేంత్యాల గ్రామ పెద్దలు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి మరియు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఏర్పాట్లకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ.50,000 విరాళాన్ని గ్రామ పెద్దలకు అందజేశారు.ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ.50,000 విరాళాన్ని అందించినందుకు గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ,మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిన్నఉమేంత్యాల సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ నర్సిములు,మాజీ ఎంపిపి తనయుడు గోపాల్,అయోధ్య పూర్ సర్పంచ్ గోపాల్ నాయక్, చింతకుంటతండా సర్పంచ్ హరినాయక్,చిన్న ఉమేంత్యాల గ్రామ పెద్దలు రాయికంటి కృష్ణారెడ్డి, ఎన్నంపల్లి రాఘవేందర్ రెడ్డి,బాలనగర్ హనుమంత్ రెడ్డి,ఈగ నర్సిమ రెడ్డి,ఆనంద్,భూపాల్ గౌడ్ మరియి పిర్జపూర్ బీఆర్ఎస్ యువ నాయకులు రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల పుస్తకాల దందాను ఆపాలి: మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 14:** రంగారెడ్డి జిల్లా: ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ విక్రయాల దందాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ స్కూల్స్‌లో విద్యార్థుల తల్లిదండ్రులను బలవంతంగా స్కూల్ యాజమాన్యం సూచించిన షాపుల నుంచే పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్‌లో లభించే పుస్తకాల కంటే 30 నుంచి 60 శాతం వరకు అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలలు తమ లోగోతో పుస్తకాలు ముద్రించి అధిక ధరలకు విక్రయిస్తున్నాయని, పాత పుస్తకాలను కూడా కొత్తవిగా చూపించి అమ్ముతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి రూ.8,000 నుంచి రూ.15,000 వరకు పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ పేరుతో అదనపు భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలలపై కూడా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రేపటి నుంచి అన్ని ప్రైవేట్ స్కూల్స్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లు, పుస్తకాల దందాను అరికట్టాలని విద్యా అధికారులను కోరారు.ప్రైవేట్ పాఠశాలలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాలే గానీ వ్యాపార సంస్థలుగా మారకూడదని, విద్యను లాభార్జన సాధనంగా మార్చడం సమాజానికి హానికరమని అన్నారు. తల్లిదండ్రులు కూడా మేల్కొని తమ హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



# ఢిల్లీ అగ్నిప్రమాదం కేసులో కీలక మలుపు అది ప్రమాదం కాదు కుట్ర



**ఢిల్లీ:** ఆగ్నేయ ఢిల్లీలోని గోవింద్‌పురి/తుగ్లకాబాద్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో జూన్ 12న జరిగిన ఘోర అగ్నిప్రమాదం కేసులో ఊహించని మలుపు వెలుగుచూసింది. మొదట విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వ్రాస్త్ర కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావించినప్పటికీ తాజాగా లభించిన సీసీటీవీ ఫుటేజీ పోలీసుల దర్యాప్తును పూర్తిగా మార్చేసింది. ప్రమాదం జరగడానికి కొన్ని క్షణాల ముందు ఒక గుర్తు తెలియని మహిళ భవనంలోకి వచ్చి వెళ్లిన దృశ్యాలు లభించడంతో ఇది ఉద్దేశ పూర్వకంగా చేసిన సజీవ దహన కుట్ర కావచ్చు అనే కోణంలో ఢిల్లీ పోలీసులు విచారణను తీవ్రతరం చేశారు.కాగా ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోగా ఇద్దరికి తీవ్ర గాయాల పాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. జూన్ 12 తెల్లవారుజామున సుమారు 2:30 గంటల ప్రాంతంలో ఒక బహుళ అంతస్తుల నివాస భవనంలో భారీగా మంటలు చెలరేగాయి. అయితే భవనం వెలుపల ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా తెల్లవారుజామున సరిగ్గా 2:23 గంటల సమయంలో ముసుగు ధరించిన ఒక మహిళ లోపలికి వెళ్లడం కనిపించింది. ఆమె లోపలికి వెళ్లిన కొద్దిసేపటికే భవనంలో మంటలు అంటుకున్నట్టు పెద్ద వెలుగు కనిపించింది. ఆ వెంటనే సదరు మహిళ వేగంగా భవనం నుంచి బయటకు వచ్చి నడుచుకుంటూ వెళ్ళిపోయింది.ఆమె కదలికలు అత్యంత అనుమానాస్పదంగా ఉన్నాయని తేల్చిన పోలీసులు సదరు మహిళను ఇప్పటికే గుర్తించామని, ఆమెను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. ఈ ఘోర ప్రమాదంలో భవనంలోని మూడో అంతస్తులో నివసిస్తున్న పంకజ్ (28), ఆయన తల్లి గుడ్డి దేవి (50), సోదరి సోని (20) మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. పంకజ్ చిన్న చెల్లెలు మోని (18), అమ్మమ్మ సుశీలా దేవి (70) తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి మిగిలిన అంతస్తుల్లోని వారిని సురక్షితంగా రక్షించారు.

## నాకు బహిరంగ క్షమాపణలు చెప్పండి మమతాబెనర్జీకి రెబల్ ఎంపీ కుమారుడి లీగల్ నోటీస్



**బెంగాల్:** తృణమూల్ కాంగ్రెస్ రెబల్ ఎంపీ కకోలీ ఘోష్ కుమారుడు డాక్టర్ బైద్యనాథ్ ఘోష్ .. బెంగాల్ మాజీ సీఎం మమతాబెనర్జీకి లీగల్ నోటీసులు పంపారు. టీఎంసీ ఎంపీలు కల్యాణ్ బెనర్జీ , సౌగతారాయ్ మహువా మొయిత్రా లకు కూడా నోటీసులు పంపించారు. బరసత్ అసెంబ్లీ స్థానంలో పోటీ చేయడానికి తాను పార్టీ టికెట్ కోరానని టీఎంసీ నేతలు చేసిన ఆరోపణలపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం దావా వేస్తా నని హెచ్చరించారు.ఈ నెల మొదట్లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతాబెనర్జీ మాట్లాడు తూ.. బరసత్ నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం కొంతమంది తనను సంప్రదించారని పేర్కొన్నారు. అయితే పార్టీలోని సీనియర్ నేతలు అందుకు ఒప్పుకోకపోవడంతో వారు చేసిన అభ్యర్థనను తిరస్కరించినట్లు తెలిపారు. ఒకరు ఎంపీ అయినంత మాత్రాన కుటుంబంలోని వారందరూ ఎంపీలు, ఎమ్మెల్యేలు అవ్వాలా అంటూ పరోక్షంగా కకోలీ ఘోష్‌పై విమర్శలు చేశారు. ఈ క్రమంలోనే కకోలి టీఎంసీని వీడడంతో తన కుమారుడికి టికెట్ ఇవ్వనందుకే ఎన్డీఏకు మద్దతిచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలను బైద్యనాథ్ ఘోష్ ఖండించారు.

పదవి కోసం తాను ఎప్పుడూ ఆశ పడలేదని బైద్యానాథ్ చెప్పారు. తన కుటుంబ పరువుకు నష్టం కలిగేలా వ్యాఖ్యలు చేసినందుకు మమతతో సహా ఇతర నేతలకు నోటీసులు పంపినట్లు వెల్లడించారు. టీఎంసీ నుంచి ఎమ్మెల్యేలు, ఎంపీలు బయటకు వెళ్లిపోవడంతో నిర్మాణాత్మక పునర్వ్యవస్థీకరణలో భాగంగా మమతా బెనర్జీ పలు మార్పులు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. టీఎంసీ యువ జన విభాగం అధ్యక్షురాలిగా నియమించిన వారం రోజులకే.. సయోని ఘోష్ ఎన్డీఏకు మద్దతిస్తున్నట్లు తెలపడంతో ఆమె స్థానంలో పార్టీ నేత అర్నబ్ బెనర్జీని యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించినట్లు పేర్కొన్నాయి.

# బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేడు ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ ఫైర్



**హర్మూజ్** జలసంధి లో ఇటీవల అమెరికా సైన్యం చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించడంపై భారత ప్రభుత్వ స్పందన సరిగా లేదని లోక్‌సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ ఘటన పై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఘటనపై అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా.. వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు.'అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయ్యింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు. క్షమాపణ లేదు. పైగా మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు' అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే దేశాన్ని అవమానించే వాళ్ల నియంత్రణలో ఆయన ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండి పోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలి' అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం 'ఇది సమర్థనీయం కాదు' అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడు తూ.. అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు.

# సేఫ్టీ రోప్ కట్టకుండానే తోసేశారు కిందపడి యువతి అక్కడికక్కడే మృతి




**బ్రెజిల్:**అడ్వెంచర్ స్పోర్ట్స్ ఎంత థ్రిల్‌ను ఇస్తాయో, చిన్న పొరపాటు జరిగితే అంతే విషాదాన్ని మిగులుస్తాయని బ్రెజిల్ లో జరిగిన ఓ ఘటన నిరూపించింది. సాహసం కోసం వెళ్లిన ఓ యువతి నిర్వాహకుల ఘోర తప్పిదం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. సేఫ్టీ రోప్ కట్టకుండానే 21 ఏళ్ల యువతిని 130 అడుగుల ఎత్తైన వంతెన పైనుంచి కిందకు తోసేయడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. సావోపాలో రాష్ట్రం లోని లైమీరా నగరంలో ఉన్న 'పొంటెడొ ఎస్కెలెటో' (స్కెలెటన్ బ్రిడ్జ్) వద్ద ఈ దారుణం జరిగింది.మృతురాలిని ఫిజికల్ ఎడ్యుకేషన్ గ్రాడ్యుయేట్ అయిన మరియా ఎదుర్దా రోడ్రిగ్స్ డి ఫ్రీటాస్ (21) గా గుర్తించారు. ప్రైవేట్ ఆపరేటర్లు నిర్వహించిన రోప్-జంప్ ఈవెంట్‌లో ఆమె ఉత్సాహంగా పాల్గొంది. నిర్వాహకులు ఆమెను వంతెన అంచుకు తీసుకువచ్చి కిందకు దూకేందుకు సిద్ధం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సిబ్బంది మరియాను కిందకు తోసేయడం ఈ వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఆమెకు కట్టాల్సిన భద్రతా తాడు కిందనే చుట్టి ఉండటాన్ని గమనించిన అక్కడి వారు.. 'తాడు.. తాడు కట్టలేదు' అంటూ గట్టిగా అరిచారు.కానీ అప్పటికే జరగరాని ఘోరం జరిగిపోయింది. మరియా 130 అడుగుల (40 మీటర్లు) ఎత్తు నుంచి వేగంగా కిందపడి మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పారామెడికల్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. కానీ మరియా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆమె మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం లీగల్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించారు. కళ్ల ముందే జరిగిన ఈ విషాదాన్ని చూసి ఆమె కాబోయే భర్త అక్కడే అనారోగ్యానికి గురవడంతో అతడిని ఆస్పత్రికి తరలించాల్సి వచ్చింది.మిలిటరీ సివిల్ పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, ఈవెంట్ నిర్వహణతో సంబంధం ఉన్న ఆరుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో ముగ్గురిపై ఉద్దేశపూర్వక హత్యా నేరం కింద కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ ఘటన జరిగిన ప్రదేశం ఎలాంటి నియంత్రణలు లేనిదని, ఎక్స్‌ట్రీమ్ స్పోర్ట్స్ కోసం ఇక్కడకు తరచూ వస్తుంటారని తెలిపింది. ఈ ప్రాంతంలో భద్రతాచర్యలపై మరింత పర్యవేక్షణ, జవాబుదారీతనం అవసరమని లైమీరా మేయర్ మురిలో ఫ్లిక్స్ పేర్కొన్నారు.ఈ విషాదం జరగడానికి కొద్దిసేపటి ముందు మరియా తన ఉత్సాహాన్ని, కొద్దిపాటి ఆందోళనను వ్యక్త చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం మరింత కలచివేస్తోంది. బ్రెజిల్‌లోని అడ్వెంచర్ టూరిజం రంగంలో భద్రతా ప్రమాణాలపై ఈ ఘటన తీవ్ర ఆందోళనలను రేకెత్తించింది.

# లండన్‌లో భారత సంతతి యువకుడి దారుణ హత్య



**లండన్:**లండన్ లో భారత సంతతి యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పశ్చిమ లండన్ లోని సౌత్‌హాల్ ప్రాంతంలో పంజాబ్‌కు చెందిన 26 ఏళ్ల గుర్భేజ్ సింగ్ ) ను దుండగులు కత్తితో పొడిచి చంపారు. ఈ విషయాన్ని మెట్రోపాలిటన్ పోలీసులు శనివారం అధికారికంగా వెల్లడించారు. ఈ ఘటనతో లండన్‌లోని భారత సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటలకు నార్త్ రోడ్‌లోని డోర్మర్స్ వెల్స్ లేన్ జంక్షన్ వద్ద ఈ దాడి జరిగింది. కత్తిపోట్లపై సమాచారం అందుకున్న లండన్ అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, పారామెడికల్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు గాయాలతో పడి ఉన్నారు. తీవ్ర గాయాల పాలైన గుర్భేజ్ సింగ్‌ను రక్షించేందుకు వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. దాంతో అతడు మరణించినట్లు ప్రకటించారు. ఈ ఘటనలో గాయపడిన 30 ఏళ్ల మరో వ్యక్తిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స అనంతరం అతడు డిశ్చార్జ్ అయ్యాడు. ఈ హత్యకు సంబంధించి పోలీసులు ఘటనా స్థలంలోనే 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న ఏడుగురు వ్యక్తులను అనుమానంపై అరెస్ట్ చేశారు.లోతైన విచారణ అనంతరం ఆరుగురిని ఎలాంటి తదుపరి చర్యలు లేకుండా విడుదల చేయగా.. ఒక వ్యక్తికి బెయిల్ మంజూరు చేశారు. మెట్ స్పెషలిస్ట్ క్రైమ్ కమాండ్ డిటెక్టివ్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ అలిసన్ ఫాక్స్‌వెల్ మాట్లాడుతూ.. 'గుర్భేజ్ సింగ్ హత్యపై దర్యాప్తు కొనసాగుతోంది. ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి. దాడి జరిగిన ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్ ఉన్నవారు లేదా ఘటనను చూసినవారు ఎవరైనా ఉంటే దయచేసి మమ్మల్ని సంప్రదించాలి' అని విజ్ఞప్తి చేశారు.

ఈ విషాద ఘటన నేపథ్యంలో గుర్భేజ్ సింగ్ మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంత్యక్రియల ఖర్చుల కోసం అతడి స్నేహితులు, కుటుంబ సభ్యులు 'గోఫండ్‌మీ' ద్వారా నిధుల సేకరణ ప్రారంభించారు.

16,000 యూరోల లక్ష్యంతో ప్రారంభించిన ఈ క్యాంపెయిన్‌లో ఇప్పటివరకు 737 మంది దాతల నుంచి 11,114 యూరోలు సమకూరాయి.

# ఖమేనీ అంత్యక్రియల షెడ్యూల్ ఖరారు జూలై 4న షురూ 6, 7 తేదీల్లో అంతిమయాత్రలు 9న ఖననం



**ఇరాన్:** ఇరాన్ దేశాన్ని సుదీర్ఘ కాలంపాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్అయతొల్లా అలీఖమేనీ అంత్యక్రియల అధికారిక షెడ్యూల్ ఖరారైంది. వచ్చే నెల (జూలై) 4 నుంచి రాజధాని టెహ్రాన్‌లో ఈ అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ అధికారిక మీడియా ఆదివారం వెల్లడించింది. ఖమేనీ సంస్మరణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ప్రధాన కమిటీ ఈ మేరకు ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది.కమిటీ ప్రకటన ప్రకారం.. జూలై 4, 5 తేదీల్లో టెహ్రాన్‌లోని ప్రసిద్ధ ఇమామ్ ఖమేనీ ముసల్లా ప్రార్థనా మందిరంలో ఖమేనీ పార్థివ దేహానికి వీడ్కోలు వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం జూలై 6, 7 తేదీల్లో రాజధాని టెహ్రాన్, పవిత్ర నగరం కోమ్ (ఙశీఎ) లలో భారీ అంతిమ యాత్రలు (ఖీబఅవతీఝశ్రీ ూతీశీఛెవంంఱశీఅం) సాగుతాయి. 9న దేశ ఈశాన్య ప్రాంతంలోని మషాద్ నగరంలో తుది వీడ్కోలు కార్యక్రమం ముగుస్తుంది. అదే రోజున షియా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఎనిమిదో ఇమామ్ 'ఇమామ్ రెజా' పవిత్ర క్షేత్రంలో ఖమేనీ దేహాన్ని ఖననం చేయనున్నారు.నిజానికి మార్చి నెలలోనే జరగాల్సిన ఈ అంత్యక్రియలు యుద్ధ పరిస్థితుల కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.

86 ఏళ్ల అలీ ఖమేనీ ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భారీ వైమానిక దాడుల్లో మరణించారు. ఈ దాడితో ఇరాన్‌పై ఆయన సాగించిన 36 ఏళ్ల పాలన ముగిసింది. ఖమేనీ మరణం తర్వాత మార్చి మొదటి వారంలో ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. కాగా ఈ దాడుల్లో ఖమేనీతోపాటు ఆయన కుమార్తె, మనవడు, అల్లుడు, మరో నలుగురు కుటుంబసభ్యులు కూడా ప్రాణాలు కోల్పోయారు.

# మొబైల్ పేలిందని పుకారు రైలులో నుంచి దూకి నలుగురు ప్రయాణికులు దుర్మరణం

**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఖజరహో-ఉదయ్‌పూర్ రైలులో మొబైల్ పేలి మంటలు చెలరేగాయనే వదంతుల కారణంగా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మంటల్లో కాలిపోతామేమో అన్న భయంతో చైన్ లాగి ట్రైన్‌లో నుంచి బయటకు దూకడంతో, పక్క ట్రాక్‌పై వెళ్తున్న రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మధ్యప్రదేశ్‌లోని మురైనా జిల్లా, రాజస్థాన్‌లోని ధౌల్పూర్ మధ్య ఉన్న హేతంపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.రైల్వే అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం ఖజరహో-ఉదయ్‌పూర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి మొబైల్ పేలిందని ప్రచారం జరిగింది. పేలుడు కారణంగా రైలుకు మంటలు అంటుకున్నాయని భావించిన పలువురు ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇంతలో ఓ ప్రయాణికుడు అలారం చైన్ లాగాడు. దీంతో రైలు మధ్యలోనే ఆగిపోయింది.అప్పటికే అగ్ని ప్రమాదం జరిగిందన్న భయంలో ఉన్న పలువురు ప్రయాణికులు.. రైలు ఆగగానే ముందు వెనుక ఆలోచించకుండా బయటకు దూకేశారు. పక్క ట్రాక్‌పై పరుగులు పెట్టారు. అయితే అదే సమయం లో పక్క ట్రాక్‌పై ఆగ్రా వైపు నుంచి మురైనా వెళుతున్న ఫిరోజ్‌పూర్-సీవని పాతాళ్‌కోట్ ఎక్స్‌ప్రెస్ వేగంగా పక్క ట్రాక్‌పై దూసుకొచ్చింది. ట్రాక్‌పై ఉన్న ప్రయాణికులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆఫ్రీన్(35), ఆమె నాలుగేళ్ల కుమారుడు అసద్ ఖాన్, ఆగ్రా జిల్లా రుసక్తాకు చెందిన శకుంతల (60), రాజస్థాన్‌లోని భిక్కనేర్ జిల్లాకు చెందిన వీర్మాదేవి(60) అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు.

సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ, స్థానిక అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

క్షతగాత్రులను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

# వడ్డీరేట్లను పెంచిన బ్యాంకులు



పరపతి సమీక్షలో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ పలు బ్యాంకులు వడ్డీరేట్లను పెంచుతున్నాయి. ఇప్పటికే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ని సవరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ జాబితాలోకి తాజాగా మరో రెండు బ్యాంక్‌లు చేరాయి. వీటిలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉన్నాయి. ఈ రెండు బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు సవరించాయి. పెరిగిన రేట్లు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్టు పేర్కొన్నాయి. ఈ రెండు బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో రుణ గ్రహీతల జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి.

**కెనరా బ్యాంక్ వడ్డీరేట్లు..**

స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని కెనరా బ్యాంక్ సవరించింది. ఒక్కరోజు రుణాలపై రేటును ఐదు బేసిస్ పాయింట్లు పెంచడంతో రుణ రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి చేరుకోగా, నెల కాలపరిమితి రుణాలపై రేటు 7.95 శాతం నుంచి 8 శాతానికి, మూడు నెలల కాలపరిమితి రుణాలపై రేటు 8.20 శాతం నుంచి 8.25 శాతానికి, ఆరు నెలల రుణాలపై రేటును 8.55 శాతం నుంచి 8.60 శాతానికి పెంచింది. మిగతా రుణాలపై వడ్డీరేటును యథాతథంగా ఉంచింది. ఏడాది రుణాలపై రేటు 8.75 శాతంగాను, రెండేండ్ల రుణాలపై వడ్డీరేటు 9 శాతం, మూడేండ్ల కాలపరిమితి రుణాలపై రేటు 9.05 శాతంగా ఉంచింది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా వడ్డీరేట్లు..**

పలు స్వల్పకాలిక రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 5 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది బ్యాంక్ ఆఫ్ బరోడా. దీంతో ఒక్క రోజు రుణాలపై రేటు 7.80 శాతం నుంచి 7.85 శాతానికి సవరించిన బ్యాంక్..నెల రుణాలపై రేటు 7.90 శాతం నుంచి 7.95 శాతానికి, మూడు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతం నుంచి 8.20 శాతానికి, ఆరు నెలల రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.45 శాతం నుంచి 8.50 శాతానికి పెంచింది. దీంతోపాటు అత్యధిక మంది రిటైల్ రుణాలు తీసుకునే ఏడాది కాలపరిమితి రుణాలపై వడ్డీరేటును కూడా 5 బేసిస్ పాయింట్లు సవరించడంతో రుణ రేటు 8.70 నుంచి 8.75 శాతానికి పెరిగింది.

# డాడ్ డైరీస్' ప్రెగ్నెన్సీ నుంచి 6 నెలల పాపకే రూ.4 లక్షలు పిల్లల్ని కనేంత ఆర్థిక స్తోమత మీకు ఉందా




నేటి కాలంలో ఇల్లు గడవడం ఒక ఎత్తైతే, పిల్లలను కనడం, వారిని పెంచి పెద్ద చేయ డం ఆర్థికంగా ఒక పెద్ద సవాలుగా మారింది. 'ఈ రోజుల్లో మెట్రో నగరాల్లో పిల్లలను కన డం ఖర్చుతో కూడుకున్న పని అని మీరు అనుకుంటే, అసలు నంబర్లు వింటే షాక్ అవుతారు' అంటూ అయాన్ చక్రవర్తి అనే వ్యక్తి పంచుకున్న ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. ఒక మధ్య తరగతి లేదా ఉన్నత మధ్య తరగతి లేదా ఉన్నత మధ్య తరగతి కుటుంబం మెట్రో నగరంలో పేరెంట్ హుడ్‌లోకి అడుగు పెట్టినప్పుడు ఎదురయ్యే ఆర్థిక వాస్తవాలను లెక్కలతో సహా వివరించారు.

**అయాన్ చక్రవర్తి డాడ్ డైరీస్**

గుర్గావ్‌కు చెందిన మేనేజ్మెంట్ కన్సల్టెంట్, డిజిటల్ క్రియేటర్ అయిన అయాన్ చక్రవర్తి తన భార్య గర్భవతి అయినప్పటి నుంచి పాప పుట్టిన 6 నెలల వరకు అయిన ఖర్చు రూ.4 లక్షలుగా పేర్కొన్నారు. డాడ్ డైరీస్ అనే సిరీస్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మెడికల్ కన్సల్టేషన్, డయాగ్నోస్టిక్ టెస్టులు, మెడిసన్స్, డెలివరీ ఖర్చులు, వ్యాక్సిన్లు, బెబీ వస్తువులు, డైపర్లు, ఫార్ములా మిల్క్, బొమ్మలు సహా అన్నింటికి తాను ఖర్చు చేసినట్లు చెప్పారు. 'ఈ రోజుల్లో మెట్రో నగరంలో పిల్లల్ని కనడం ఖర్చుతో కూడు కున్నదని మీరు అనుకుంటుంటే, అసలు ఖర్చులు వింటే మీరు షాక్ అవుతారు. డాడ్ డైరీస్ మొదటి ఎపిసోడ్‌కు స్వాగతం. ఇందులో నేను కొత్తగా తల్లిదండ్రులైన వారికి లేదా త్వరలో తల్లిదండ్రులు కాబోతున్న వారికి ఆధునిక పేరెంట్‌హుడ్ యొక్క వాస్తవ స్వరూ పాన్ని చూపించడంలో సహాయం చేస్తాను.'

# అద్భుతమైన ప్లాన్ ఒక్కసారి కడితే

## జీవితాంతం నెలకు రూ.11000 పెన్షన్ తీసుకోవచ్చు




పదవీ విరమణ తర్వాత మీ విశ్రాంత జీవితాన్ని అత్యంత సౌకర్యవంతంగా , 100కు వంద శాతం ఆర్థిక భద్రతతో మార్చేందుకు ప్రభుత్వ రంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక సూపర్ పెన్షన్ పాలసీని అందిస్తోంది. అదే ఎల్ఐసీ న్యూ జీవన్ శాంతి ప్లాన్ ఈ పాలసీ ప్రయోజనం ఏమిటంటే మీరు మీ జీవితంలో ఒక్కసారి పెట్టుబడి పెట్టి జీవితమంతా ప్రతి నెలా స్థిరమైన హామీతో కూడిన రాబడిని పెన్షన్ మాదిరిగా పొందవచ్చు. మీరు పెట్టే పెట్టుబడిని బట్టి మీకు వచ్చే ఆదాయం ఆధారపడి ఉంటుంది. మరి ఆ వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

**సింగిల్ లైఫ్ , జాయింట్ లైఫ్ ఆప్షన్లు**

ఈ సూపర్ పెన్షన్ పాలసీ విభిన్న అవసరాలకు అనుగుణంగా రెండు ఆప్షన్లు కలిగి ఉంది. మొదటిది సింగిల్ లైఫ్ ప్లాన్. ఈ విధానంలో పెట్టుబడి పెట్టే డబ్బు జీవితాంతం పెన్షన్ రూపంలో మీ బ్యాంక్ ఖాతాలోకి వస్తుంది. పాలసీదారు దురదృష్టవశాత్తూ మరణిస్తే పెట్టుబడి మొత్తం సొమ్మును ఎటువంటి నష్టం లేకుండా కుటుంబ సభ్యులకు లేదా నామినీకి ఇస్తారు. ఇక రెండవది 'జాయింట్ లైఫ్' ప్లాన్. ఇది ప్రత్యేకంగా పెళ్లైన జంటల కోసం రూపొందించారు. ఈ ప్లాన్‌లో పెట్టుబడి పెడితే భార్యాభర్తలలో ఒకరు మరణించినప్పటికీ, జీవించి ఉన్న వారి జీవిత భాగస్వామికి ఏ ఆటంకం లేకుండా జీవితాంతం పింఛను వస్తుంది. ఆ తర్వాత వారిద్దరూ మరణించిన సందర్భంలో అసలు పెట్టుబడి మొత్తం నామినీకి ఇస్తారు.

**నెలకు రూ.11,400 ఎలా?**

ఉదాహరణకు మీ వయస్సు 45 సంవత్సరాలనుకుందాం. ఎల్ఐసీ న్యూ జీవన్ శాంతి పాలసీని కొనుగోలు చేసి సింగిల్ లైఫ్ ఆప్షన్ ఎంచుకున్నారు అనుకుందాం. మొత్తం రూ. 10 లక్షలు ఒకేసారి జమ చేయాల్సి ఉంటుంది. మీ పెట్టుబడి నుంచి 12 సంవత్సరాల తర్వాత (అంటే మీకు 57 ఏళ్లు వచ్చాక) పదవీ విరమణ పెన్షన్ వచ్చేలా ప్లాన్ చేసుకుంటే, మీకు 57 ఏళ్ల వయస్సు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి ఏటా రూ. 1,42,500 వరకు రాబడి వస్తుంది. నెల వారీ వారీగా చూస్తే సుమారుగా రూ. 11, 400 లభిస్తుంది. మీ చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ డబ్బు వస్తూనే ఉంటుంది. అంతిమంగా మీ పెట్టుబడి రూ. 10 లక్షలు కూడా సురక్షితంగా మీ వారసులకు ఇస్తారు. ఒకవేళ మీరు దంపతులు కలిసి 'జాయింట్ లైఫ్' ఎంచుకుని రూ. 10 లక్షల మొత్తాన్ని పెట్టుబడి పెడితే 12 సంవత్సరాల డెఫర్‌మెంట్ పీరియడ్ తర్వాత సంవత్సరానికి రూ. 1,33,400 పింఛను వస్తుంది. దీని ప్రకారం చూస్తే నెల నెలా రూ. 10,672 వస్తుంది. భార్యాభర్తలిద్దరికీ వృద్ధాప్యంలో సమాన ఆర్థిక భద్రత లభిస్తుంది.

# పుణ్యక్షేత్రాల్లో 'సెలబ్రిటీల' పెట్టుబడులు 'అమితాబ్' వంటి స్టార్స్ బాటలో మనమూ భూములు కొనొచ్చా




సాంస్కృతిక ప్రాముఖ్యత, దీర్ఘకాలిక ఆస్తి విలువ పెరుగుదల అవకాశాల పట్ల ఆకర్షి తులై, సెలబ్రిటీలు అయోధ్య వంటి ఆలయ నగరాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ ఆధ్యాత్మిక కేంద్రాలలో మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధి, పర్యాటక రంగం వృద్ధి చెందుతుండటంతో ఆస్తుల విలువలు పెరుగుతున్నాయి. కేవలం ప్రముఖుల బాటను అనుసరించడానికి బదులుగా, వ్యక్తిగత కొనుగోలుదారులు ఆర్థిక పరిస్థితులు, రాబోయే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. టెంపుల్ సిటీల్లో సెలబ్రిటీల్లో పెట్టుబడులుఅయోధ్యలో అమితాబ్ భూముల కొనుగోలుసామాన్యులూ కొనుగోలు చేయ వచ్చాభారతదేశంలో ఒకప్పుడు ఆధ్యాత్మిక నగరాల సందర్శన కేవలం వృద్ధాప్యంలో లేదా పుణ్యం కోసం వెళ్లే యాత్రలకు పరిమితం అయ్యేది.

కానీ ఇప్పుడు ట్రెండ్ పూర్తిగా మారి పోయింది. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు ఇప్పుడు మల్టీ మిలియన్ డాలర్ల రియల్ ఎస్టేట్ మార్కెట్లుగా అభివృద్ధి చెందుతు న్నాయి. ముఖ్యంగా అయోధ్యలో రామాలయ ం నిర్మాణం, వారణాసిలో కాశీ విశ్వనాథ్ కారి డార్, తిరుపతి, పూరీ వంటి నగరాల్లో మౌలిక వసతుల విప్లవం తర్వాత భూముల ధరలకు రెక్కలొచ్చాయి. సామాన్యుల నుంచి సెలబ్రి టీల వరకు అంతా టెంపుల్ సిటీల వైపు పరుగులు తీస్తున్నారు. అయితే, సెలబ్రిటీలను చూసి సామాన్యులు కూడా ఇక్కడ ఇన్వెస్ట్ చేయవచ్చా, ఈ మార్కెట్ వెనుక ఉన్న రిస్కులు ఏంటి

ఇటీవలి కాలంలో ఆధ్యాత్మిక నగరాల్లో ముఖ్యంగా అయోధ్యలో సెలబ్రిటీల ల్యాండ్ డీల్స్ హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నాయి. బాలీవుడ్ సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ అయోధ్యలోని ఒక లగ్జరీ 7 స్టార్ ఇన్‌క్లేవ్ ది సరయూ ప్రాజె క్టులో సుమారు రూ.14.5 కోట్లతో 10 వేల చదరపు అడుగుల ప్లాట్ కొనుగోలు చేశారు. అయోధ్యలోని అదే ప్రాజెక్టులో బాలీవుడ్ యాక్టర్ రణ్‌బీర్ కపూర్ ఇటీవలే రూ.3.31 కోట్లతో 2,134 చదరపు అడుగుల ప్లాట్ కొన్నారు. వీరితో పాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ నిర్మాతలు, పారిశ్రామికవేత్తలు వారణాసి, హరిద్వార్, పూరి, మథుర వంటి ప్రాంతాలలో కమర్షియల్ స్థలాలు, హోటళ్లు, రిసార్ట్స్ కోసం భూములను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

# సీనియర్లకు బెస్ట్ ఆప్షన్ ఇదే ఏకంగా 8.30 శాతం వడ్డీ రూ.5 లక్షలకు ఏ బ్యాంకులో ఎంతొస్తుంది




బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే వారిలో ఎక్కువగా సీనియర్ సిటిజన్లు కనిపిస్తుంటారు. ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన రాబడి కోరుకుంటారు. వారికి బ్యాంకులు సైతం అదనపు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తుంటాయి. ప్రస్తుతం 8 శాతానికి పైగా వడ్డీ రేట్లు ఇస్తున్న కొన్ని బ్యాంకుల జాబితా ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. వాటిల్లో రూ.5 లక్షలు జమ చేస్తే ఎంతొస్తుంది అనే పూర్తి లెక్కలు ఈ కథనంలో వివరిద్దాం. పెట్టుబడి పెట్టేందుకు చాలా మార్గాలు ఉన్నాయి. హైరిటర్న్స్ కోరుకునే వారు స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటిని ఎంచుకుంటారు. హైరిస్క్ ఉంటుంది, దాని ప్రకారమే రిటర్న్స్ సైతం వస్తాయి. అయితే, ఎలాంటి రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం కావాలని కోరుకునే వారూ ఉంటారు. అందులో 60 ఏళ్ల వయసు దాటి పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్లు ముందు వరుసలో ఉంటారు. వారికి మలివయసులో ఆర్థిక భరసా ఉండాలని కోరుకుంటారు. సంప్రదాయ పెట్టుబడి, పొదుపు పథకాలు చాలా ఉన్నాయి. అయినప్పటికీ వారు ఎక్కువగా బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసేందుకు మొగ్గు చూపిస్తుంటారు. అలాగే బ్యాంకులు సైతం వారిని ఆకర్షించేందుకు అదనపు వడ్డీ రేట్లు ఇస్తుంటాయి. అయితే, గత ఏడాది కాలంగా డిపాజిట్ల వడ్డీ రేట్లు భారీగా తగ్గాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాలసీ రేట్లను భారీగా తగ్గిం చింది. మళ్లీ ఇప్పటి వరకు పెంచలేదు. దీం చో ఎస్‌బీఐ వంటి పెద్ద బ్యాంకుల్లో వడ్డీ రేట్లు చాలా తక్కువగా ఉన్నాయి. కానీ, ఇప్పటికీ 8 శాతానికిపైగా వడ్డీ ఇచ్చే బ్యాంకులూ ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ప్రస్తుతం సీనియర్ సిటిజన్లకు అత్యధిక వడ్డీ రేటు లభిస్తోంది. 21 నెలల 1 రోజు నుంచి 22 నెలల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ద్వారా గరిష్ఠంగా 8.30 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో 60 ఏళ్ల వయసు దాటిన వ్యక్తి రూ.5 లక్షలు జమ చేస్తే మెచ్యూరిటీ తర్వాత చేతికి రూ. 5,74,600 వరకు లభిస్తాయి. ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ప్రస్తుతం సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 8.25 శాతం వడ్డీ లభిస్తోంది.

888 రోజుల మెచ్యూరిటీ గల ఎఫ్‌డీ స్కీమ్ ద్వారా ఈ వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇందులో రూ.5 లక్షలు జమ చేస్తే చేతికి రూ. 6,00,500 వరకు లభిస్తాయి.

# హమ్మయ్యా శాంతించిన బంగారం ధరలు.

## 2 రోజుల తర్వాత ఇలా, ఈరోజు రేట్లు ఇవే



పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా దేశీయంగా బంగారం ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. సాధారణంగా యుద్ధం జరిగితే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ, ఇరాన్ యుద్ధ సమయంలో భిన్నంగా బంగారం ధరలు భారీగా పడిపోయాయి. యుద్ధానికి ముందు రికార్డ్ గరిష్ఠాలను తాకిన పసిడి రేట్లు యుద్ధం సమయంలో దిగివచ్చాయి. ఇప్పుడు దాదాపు ఆరు నెలల కనిష్ఠానికి పడిపోయా యి. అయితే, ఇరాన్- అమెరికా డీల్ కుది రినట్లు వచ్చిన వార్తలతో పసిడి రేట్లు సడెన్‌గా పెరిగాయి. ఇరాన్ ఒప్పందంపై సంతకం చేసేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో ఒక్కరోజే తులం బంగారం రేటు రూ.3000 పెరిగింది. ఆ తర్వాతి రోజు సైతం భారీగానే పెరిగింది. అయితే, ఇవాళ జూన్ 14వ తేదీన మాత్రం బంగారం ధరల పెరుగుదలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయంగా, దేశీయంగా పసిడి రేట్లు స్థిరంగా ఉన్నాయి. మరి హైదరాబాద్ మార్కెట్లో 22, 24 క్యారెట్ల పసిడి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

**గ్లోబల్ మార్కెట్లో గోల్డ్ రేట్లు**

అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు గత రెండు రోజులు భారీగా పెరిగాయి. నిన్నటి రోజున ఔన్స్ బంగారం ధర ఏకంగా 113 డాలర్లు పెరిగింది. అయితే, ఇవాళ ధరలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం ఔన్స్ గోల్డ్ రేటు 4210 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు ప్రస్తుతం 67.78 డాలర్ల వద్ద అమ్ముడవుతోంది.

**హైదరాబాద్‌లో బంగారం ధరలు**

హైదరాబాద్‌లో బంగారం ధరలు గత రెండు రోజులు భారీగా పెరిగి ఇవాళ స్థిరంగా ఉన్నాయి. ఇవాళ 24 క్యారెట్ల బంగారం రేటు ఏ మార్పు లేకుండా 10 గ్రాములకు రూ.1,49,080 వద్ద ట్రేడవుతోంది. ఇక 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,36, 650 వద్ద అమ్ముడవుతోంది.

**స్థిరంగానే వెండి ధరలు**

స్థిరంగానే వెండి ధరలు

బంగారంతో పాటు వెండి ధరలు సైతం ఈరోజు స్థిరంగానే ఉన్నాయి. గత రెండు రోజుల్లో కిలో వెండి ధర రూ.10 వేల మేర పెరగగా ఇవాళ అదే ధర వద్ద స్థిరంగా ఉన్నాయి.

ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి రేటు రూ.2,70,000 మార్క్ వద్ద అమ్ము డవుతోంది.

# హైదరాబాద్‌ను కుదిపేసిన నేపాలీ గ్యాంగ్ హత్యకేసు ఆర్జీవీ తదుపరి సినిమా ఇదేనా

హైదరాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న దారుణ హత్యలు, దోపిడీ ఘటనలు నగరవాసుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా ఇంటి పనిమనుషులుగా, సహాయకులుగా చేరి యజమానుల నమ్మకాన్ని సంపాదించిన తర్వాత దారుణాలకు పాల్పడుతున్న కొన్ని గ్యాంగ్‌ల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. తాజాగా జూబ్లీహిల్స్‌లో జరిగిన ఒక సంచలన హత్యకేసు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపగా, ఈ ఘటన ఇప్పుడు సినీ పరిశ్రమ దృష్టినీ ఆకర్షిస్తున్నట్లు తెలుస్తోంది. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఈ కేసుపై ఆసక్తి చూపుతున్నట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నగరాన్ని కుదిపేసిన ఈ క్రైమ్ ఘటన ఆధారంగా ఆయన ఒక రియలిస్టిక్ క్రైమ్ థ్రిల్లర్ తెరకెక్కించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. వివరాల ప్రకారం, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే కుటుంబం జూబ్లీహిల్స్‌లో నివసిస్తోంది. ఆయన వైద్య చికిత్స నిమిత్తం బెంగళూరుకు వెళ్లిన సమయంలో ఇంట్లో భార్య తనూజ మరియు కుటుంబ సభ్యులు మాత్రమే ఉన్నారు. కుటుంబానికి సన్నిహితంగా, నమ్మకంగా పనిచేస్తున్న ఓ గృహ సహాయకురాలు ఈ పరిస్థితిని అవకాశంగా మార్చుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, ఆమె బయట ఉన్న కొందరితో కలిసి కుట్ర పన్ని అర్ధరాత్రి సమయంలో వారిని ఇంట్లోకి అనుమతించినట్లు తెలుస్తోంది. అనంతరం ఇంట్లో ఒంటరిగా ఉన్న



మహిళపై దాడి చేసి హత్య చేసి, నగదు మరియు విలువైన ఆభరణాలను దోచుకుని పరారైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటన మరుసటి రోజు వెలుగులోకి రావడంతో నగరవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా నమ్మకమైన ఉద్యోగుల పేరుతో ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ముఠాలపై ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు రూపొందించడంలో ఆసక్తి చూపే వర్మ, ఈ కేసులోని కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నమ్మకాన్ని ఆయుధంగా మార్చుకోవడం, ముందస్తు ప్రణాళికలు, క్రైమ్ నెట్‌వర్క్‌ల కార్యకలాపాలు వంటి అంశాలు ఆయనను ఆకర్షించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా తన పాత స్థాయి సినిమాలు తీయలేకపోతున్నానని స్వయంగా అంగీకరించిన రామ్ గోపాల్ వర్మ, మళ్లీ బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని పలుమార్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన ఈ కేసు ఆయన తదుపరి ప్రాజెక్ట్‌కు స్ఫూర్తిగా మారే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది.

# మహిళలకు మద్దతుగా నిలవడం ఎంతో ముఖ్యం స్టాండ్ విత్ హర్ ప్యానెల్ చర్చలో ప్యానెల్ సభ్యులు

**హైదరాబాద్, జూన్ 14 :** మహిళల భద్రత, గౌరవం, సమానత్వంపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా నాలుగో విడత ప్యానెల్ చర్చ శనివారం హైదరాబాద్‌లోని వీహబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీలో జరిగింది. "ప్రజా స్థలాలు అందరివే -- పురుషుల ఉనికి, వారి ప్రవర్తన (ప్రజా ప్రదేశాల్లో లైంగిక వేధింపులు)" అనే అంశంపై ఈ చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ అధికారి చారు సిన్హా, ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, ది హిందూ బిజినెస్ లైన్ రెసిడెంట్ ఎడిటర్ రిచా మిశ్రా, నటుడు-దర్శకుడు రాహుల్ రవీంద్రన్ పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు ఉమా సుధీర్ ఈ చర్చకు సమన్వయకర్తగా వ్యవహరించారు.




**సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత..**

సమాజంలో మహిళలు ప్రజా ప్రదేశాల్లో ఎదుర్కొనే అసౌకర్యాలు, వేధింపులు, భయాందోళనలపై ఈ చర్చలో విస్తృతంగా చర్చించారు. మహిళలపై అసభ్యంగా చూడటం, ఈవ్ టీజింగ్, అనుచిత వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు గురిచేయడం వంటి ప్రవర్తనలు వారి స్వేచ్ఛ, సంచార హక్కు, భద్రతా భావనలను దెబ్బతీస్తాయని ప్యానెల్ సభ్యులు పేర్కొన్నారు. ప్రజా స్థలాలు అందరికీ సమానంగా చెందుతాయని, వాటిని మహిళలకు సురక్షితంగా, ఆహ్వానకరంగా మార్చడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చారు సిన్హా, ఐఎఎస్, మాట్లాడుతూ.. మహిళల భద్రత అనేది కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి తన ప్రవర్తన ద్వారా మహిళలకు భద్రతా భావన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "మీ ఉనికి ఒక ఎంపిక. మీ చుట్టూ ఉన్న మహిళలకు మీరు సురక్షిత వాతావరణాన్ని కల్పించాలి" అని ఆమె పేర్కొన్నారు. తన జీవితంలో అవకాశాలు కల్పించి, అవసరమైన సమయంలో అండగా నిలిచిన పురుషులకు తాను ఎల్లప్పుడూ కృతజ్ఞురాలినని తెలిపారు.

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. మహిళలు భయపడకుండా స్వేచ్ఛగా సంచరించగల వాతావరణం ఏర్పడాలంటే సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మహిళలు సురక్షితంగా ఉన్నారనే నమ్మకాన్ని కలిగించే సామాజిక వాతావరణాన్ని నిర్మించడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

**మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా..**

నటుడు, రచయిత, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ.. మహిళలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునేలా పురుషులు నమ్మకం కలిగించే వాతావరణాన్ని సృష్టించాలని సూచించారు. మహిళల మాటలను వినడం, అర్థం చేసుకోవడం, వారికి మద్దతుగా నిలవడం ఎంతో ముఖ్యమని అన్నారు.


రిచా మిశ్రా మాట్లాడుతూ, మహిళలకు అండగా నిలిచే పురుషుడు బలహీనుడు కాదని, నిజానికి అతడే మరింత బలమైన వ్యక్తి అని పేర్కొన్నారు. కుటుంబం, కార్యాలయం, సమాజం అనే తేడా లేకుండా మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం, భద్రత కల్పించేందుకు పురుషులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చర్చను నిర్వహించిన ఉమా సుధీర్ మాట్లాడుతూ, మహిళలపై వివక్ష, వేధింపులు, అన్యాయాల విషయంలో పురుషులు మౌనంగా ఉండకుండా స్పందించాలని కోరారు. మహిళల కోసం నిలబడటం, అన్యాయాన్ని ప్రశ్నించడం నిజమైన బాధ్యతాయుతమైన పురుషత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రచారం ఏడాది పొడవునా కొనసాగనున్న ప్రత్యేక కార్యక్రమం. ప్రతి నెలా ఒక ప్రత్యేక అంశంపై చర్చలు నిర్వహిస్తూ మహిళా-పురుషుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడం, లింగ సమానత్వంపై చైతన్యం కల్పించడం, సానుకూల సామాజిక మార్పును ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ నెల నిర్వహించిన "ప్రజా స్థలాలు అందరివే" అనే చర్చలో మహిళల భద్రతకు కేవలం చట్టాలు, వ్యవస్థలు మాత్రమే కాకుండా వ్యక్తిగత బాధ్యత, పరస్పర గౌరవం, సామాజిక చైతన్యం కూడా కీలకమని ప్యానెల్ సభ్యులు అభిప్రాయపడ్డారు.

మహిళలు భయరహితంగా, గౌరవప్రదంగా జీవించే సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

# రణ్‌వీర్ సింగ్ సినిమా ఎఫెక్ట్.. దశాబ్దం తర్వాత వైరల్ అవుతున్న రవి కిషన్ భోజ్‌పురి చిత్రం 'ధురంధర్'

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన భారీ బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజ్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద రూ. 3,100 కోట్లకు పైగా వసూలు చేసి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా తెచ్చిన క్రేజ్ వల్ల, నటుడు రవి కిషన్ ప్రధాన పాత్రలో 2013లో విడుదలైన 'ధురంధర్: ది షూటర్' అనే పాత భోజ్‌పురి యాక్షన్ చిత్రం అకస్మాత్తుగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు ఈ పాత సినిమా క్లిప్‌లను నెట్టింట విపరీతంగా షేర్ చేస్తుండటంతో ఈ చిత్రానికి ఊహించని డిజిటల్ ఆదరణ లభిస్తోంది. ఈ ఆకస్మిక విజయంపై రవి కిషన్ జాతీయ మీడియాతో మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. తన కెరీర్‌లో ఇలాంటి ఊహించని మలుపులు రావడం అలవాటేనని,





అప్పట్లో ఈ సినిమాను భిన్నమైన జోనర్‌లో వైవిధ్యంగా తీశామని గుర్తు చేసుకున్నారు. దశాబ్దం తర్వాత ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఇంతగా ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపిన ఆయన.. ప్రస్తుత వ్యూస్ చూస్తుంటే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ఉన్న నిర్మాత రాత్రికి రాత్రే కోటీశ్వరుడు అయిపోయి ఉంటాడంటూ సరదాగా వ్యాఖ్యానించారు.

# ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఏడీ' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు





సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు.

ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు. అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరో వైపు 'కల్కి 2898సీక్వెల్, 'సలార్ 2' చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# అరుదైన రత్నం నువ్వే శ్రీలీలపై మిహికా బజాజ్ ఎమోషనల్ పోస్ట్ వైరల్



టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో మార్మోగుతోంది. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు ఆమెకు బర్త్‌డే విషెస్ చెబుతుండగా, హీరో రానా దగ్గుబాటి సతీమణి మిహికా బజాజ్ చేసిన ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీలీలను తన "ఫేవరెట్ గర్ల్" అంటూ సంబోధించిన మిహికా, ఆమె వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, మంచితనంపై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిహికా, ఆమెను కేవలం విజయవంతమైన నటిగానే కాకుండా గొప్ప మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు. ప్రతి రోజూ నీ చుట్టూ ఉన్నవారికి నువ్వు స్ఫూర్తిగా నిలుస్తావు. నీ కష్టపడే తత్వం, పని పట్ల అంకితభావం అందరికీ తెలిసిన విషయమే. కానీ నీలోని దయ, కరుణ, నిస్వార్థమైన ప్రేమ నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెడతాయి అంటూ మిహికా భావోద్వేగంగా రాసుకొచ్చారు. అంతేకాకుండా శ్రీలీలను అరుదైన రత్నంగా అభివర్ణిస్తూ, ఆమె లాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. శ్రీలీల ఎనర్జీ లెవెల్స్‌పై కూడా మిహికా ప్రశంసలు కురిపించారు. ఆమె నిరంతరం పనిచేసే తీరు, అలసట తెలియని ఉత్సాహం నిజంగా సూపర్ హ్యూమన్ కెపాసిటీలా ఉంటుందని అన్నారు. మేము నిన్ను చంద్రుడి వరకు ప్రేమించి మళ్లీ తిరిగి వచ్చేంతగా ప్రేమిస్తున్నాం" అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియా లో వైరల్ అవుతుండగా, శ్రీలీల-మిహికాల మధ్య ఉన్న సన్నిహిత బంధంపై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం శ్రీలీల సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. తన డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ల జాబితాలో చోటు సంపాదించుకున్నారు. తెలుగులో వరుస భారీ చిత్రాలతో అలరించిన శ్రీలీల, ఇప్పుడు తమిళ చిత్రసీమలో కూడా అవకాశాలు అందుకుంటున్నారు. ప్రముఖ హీరో ధనుష్ సరసన తెరకెక్కుతున్న 'డి55' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుండగా, 'పరాశక్తి' అనే మరో ప్రతిష్టాత్మక తమిళ ప్రాజెక్ట్‌లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.

# తుమ్మన్‌పేటకి విజయ్-రష్మిక 180 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్



టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట, గతంలో తమ ఫామ్ హౌస్‌లో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకున్న సందర్భంగా ఒక కలల ప్రాజెక్ట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనను నిజం చేస్తూ, విజయ్ దేవరకొండ తన తండ్రి పుట్టిన సొంత ఊరైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని తుమ్మన్‌పేట గ్రామానికి రష్మికతో కలిసి నేడు విచ్చేశారు. పెళ్లి తర్వాత మొదటిసారిగా రష్మికతో కలిసి సొంతూరికి వచ్చిన విజయ్, గ్రామాభివృద్ధిపై తనకున్న ఆలోచనలను అక్కడి ప్రజలతో పంచుకోబోతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే 'ది దేవరకొండ ఫౌండేషన్' ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలోని 44 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 9, 10 తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించబోతున్నాడు. అలాగే కష్టపడి చదివి, మంచి మార్కులు సాధించిన 180 మంది ప్రతిభావంతులైన విద్యార్థుల జాబితాను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్కరి చదువూ ఆగిపోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఈ 180 మంది విద్యార్థుల చదువుకు అయ్యే పూర్తి ఖర్చును తామే చూసుకుంటామని ఈ దంపతులు భరోసా ఇచ్చారు. తమ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచిన విజయ్-రష్మికలపై గ్రామస్థులతో పాటు నెటిజన్లు సైతం ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.